అగ్రనేత
తెలుగు దిన పత్రిక
TELTEL/2015/66279
రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :272 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: మంగళవారం 07-01-2025 పేజీలు:4 వెల: 2.00

## 55రోజుల తర్వాత కదిలిన స్టెల్లా నౌక

కాకినాడ సముద్రతీరంలో గత 55రోజులుగా నిలిచిపోయిన స్టెల్లా ఎల్ నౌకకు ఎట్టకేలకు మోక్షం లభించింది. బియ్యం అక్రమ రవాణా నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'సీజ్ ద షిప్' అంటూ నాడు ఆదేశించడం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ అయిన విషయం తెలిసిందే.నౌకలో అధికారులు గుర్తించిన రేషన్ బియ్యం అన్ లోడ్ చేసే ప్రక్రియ పూర్తి కావడంతో పాటు నౌక నిలిపినందుకు చెల్లించాల్సిన యాంకరేజ్ చార్జి, కార్గో నౌకలోకి ఎక్కించినందుకు కట్టాల్సిన ఎక్స్ పోర్టు రుసుము పోర్టు అథారిటీకి స్టెల్లా నౌక స్టీమర్ ఏజెంట్ చెల్లించి నోడ్యూస్ ధ్రువీకరణ పొందడంతో కస్టమ్స్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు. దీంతో స్టెల్లా నౌక పశ్చిమ ఆఫ్రికా తీరం వెళ్లడానికి అడ్డంకులు తొలగిపోయాయి. ఈ విషయాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ధ్రువీకరించారు. స్టెల్లా నౌక పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిక్ దేశ వాణిజ్య కేంద్రం కొటోనౌ పోర్టుకు బయలుదేరేందుకు అనుమతి ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం.. రీజనల్ రైలు కూడా అవసరమన్న సీఎం రేవంత్



హైదరాబాద్ : ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు.చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్ తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రీజనల్ రైలు కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సాకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుంది. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. 1 ట్రిలియన్ ఎకానమీ కాంట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

## త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ

హైదరాబాద్: భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కలసాకారం అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. రైల్వేలో మౌలిక సదుపాయల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీని రూపొందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు ఉన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను



ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నారు. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్‌ను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. ఆధునిక రైల్వేకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ చేశారు.

## ప్రజా కోర్టులో ప్రభుత్వానికి శిక్ష తప్పదు..!



ఆదిలాబాద్ : ప్రజల పక్షాన గొంతెత్తి ప్రశ్నించే వారిపై రేవంత్ రెడ్డి సర్కారు అక్రమ కేసులు పెడుతూ అరాచక పాలన సాగిస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ పర్యటనలో భాగంగా ఇంద్రవెల్లి స్మారక స్థూపం వద్ద ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి నివాళు లర్పించారు. భూమికోసం భుక్తి కోసం పోరాడిన ఆదివాసుల అమరుల త్యాగాల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, 4.5 లక్షల ఎకరాల భూములకు కేసీఆర్ ప్రభుత్వం పట్టాలు అందించి ఆదుకుందన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులతో భయపెడుతోందన్నారు. ఏసీబీ కేసులతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ రెడ్డి సర్కార్ కక్షపూరితంగా వ్యవహరించడం నీతిమాలిన చర్యగా పేర్కొన్నారు. ఎలాంటి కేసులు పెట్టినా భయపడేదే లేదని, నిర్బంధాలు ఎదుర్కొంటూ ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

### రైతు భరోసాపై మాట తప్పిన ప్రభుత్వం

రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి.. రూ.12వేలకు తగ్గించి సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని కవిత అన్నారు. కాంగ్రెస్ సర్కారు తీరుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ ధర్నాలకు భయపడిన ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తుందని ఆరోపించారు. అంతిమంగా ప్రజా కోర్టులో అరాచక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ కు శిక్ష తప్పదని కవిత అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలు కవితకు ఏజెన్సీలో ఘన స్వాగతం పలికారు.

## తమిళనాడు గవర్నర్ అసెంబ్లీ నుంచి వాకౌట్..

చెన్నై: తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. జాతీయ గీతాన్ని అవమానించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సంప్రదాయంగా సభ నుద్దేశించి ప్రసంగించేందుకు ఆయన నిరాకరించి వెళ్లిపోయారు. ఆ రాష్ట్రంలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం సభ సమావేశమైనప్పుడు రాష్ట్ర గీతం తమిళ్ థాయ్ వాల్తు, సభ ముగిసిన తర్వాత చివరలో జాతీయ గీతం ఆలపిస్తారు. అయితే ఈ నిబంధన మార్చాలని గవర్నర్ రవి డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో కూడా జాతీయ గీతం ఆలపించాలని సభా నాయకుడైన సీఎం స్టాలిన్, స్పీకర్ ఎం అప్పావును కోరారు. వారు నిరాకరించడంతో గవర్నర్ రవి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చదవాల్సిన సంప్రదాయ ప్రసంగాన్ని స్పీకర్ ఎం అప్పావు చదివి వినిపించారు.కాగా, అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి వాకౌట్‌పై రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగం, జాతీయ గీతాన్ని మరోసారి అవమానించినట్లు ఆరోపించింది. 'జాతీయ గీతాన్ని గౌరవించడం మన రాజ్యాంగంలో పొందుపరిచిన మొదటి ప్రాథమిక విధి. అన్ని రాష్ట్రాల శాసనసభల ప్రారంభం,



చివరిలో జాతీయ గీతాన్ని పాడతారు. ఇవాళ తమిళనాడు అసెంబ్లీ ప్రారంభంలో తమిళ గీతం మాత్రమే పాడారు. జాతీయ గీతం కూడా పాడాలన్న గవర్నర్ విన్నపాన్ని నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగాన్ని, జాతీయతను అగౌరవపరిచే విషయంలో గవర్నర్ తీవ్ర ఆందోళన చెంది సభ నుంచి వెళ్లిపోయారు' అని పేర్కొంది.

## కాంగ్రెస్,బీజేపీకి కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

హైదరాబాద్ : గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారం. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు.ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు.ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం



పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

### కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు..!

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇవ్వాలని ఏసీబీ నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేయాలని కేటీఆర్ కోరుతున్నారు. ఇప్పటికే కేటీఆర్ క్వాష్ పిటిషన్ తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా అక్రమకేసు బనాయించిన విషయం తెలిసిందే. విచారణ నిమిత్తం రావాలంటూ ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు నోటీలు జారీచేశారు. ఇందులో భాగంగా న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో న్యాయవాదులతో చర్చించారు. అనంతరం వారితో కలిసి ఏసీబీ ఆఫీస్‌కు బయల్దేరారు. అయితే ఏసీబీ కార్యాలయం వద్ద కేటీఆర్ కారును పోలీసులు అడ్డుకున్నారు. లీగల్ టీమ్‌కు అనుమతి లేదంటూ నిలిపివేశారు. వారిని దించిన తర్వాతే ఆఫీస్‌లోకి రావాలన్నారు. అయితే లీగల్ టీమ్ ఉంటే అభ్యంతరం ఏంటంటూ ప్రశ్నించారు. న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరగాలన్నారు. పోలీసులపై నమ్మకం లేదు కాబట్టే లాయర్లతో వచ్చానన్నారు. లీగల్ టీమ్‌తో రావద్దని నోటీసుల్లో ఉందా, ఉంటే చూపించాలని పోలీసు అధికారులను ప్రశ్నించారు.


## బిఆర్ఎస్ కు గ్రీన్ కో రూ.41 కోట్ల విరాళం...




హైదరాబాద్ : ఫార్ములా-ఈ రేస్ కేసులో మరో ట్విస్ట్ నెలకొంది. ఈ కేసుకు సంబంధించి సంచలన విషయాలను తెలంగాణ సర్కార్ బయటపెట్టింది. ఇందులో క్విడ్ ప్రోకో జరిగినట్టుగా ప్రభుత్వం తేల్చింది. బీఆర్ఎస్‌కు రూ.41 కోట్లను బాండ్ల రూపంలో గ్రీన్ కో సంస్థ ముట్టచెప్పినట్టు వెల్లడించింది ప్రభుత్వం. గ్రీన్ కో కంపెనీ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి కోట్ల రూపాయల లబ్ధి చేకూరినట్లు వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో రూ.41 కోట్లను గ్రీన్ కో కంపెనీ చెల్లించిందని.. గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థలు 41 సార్లు బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో చందాలు ఇచ్చినట్లు సమాచారం. రేసుకు సంబంధించిన చర్చలు మొదలయినప్పటి నుంచే ఎన్నికల బాండ్లను గ్రీన్ కో సంస్థ కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. 2022, 8 ఏప్రిల్ నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లను కొనుగోలు చేసినట్లు సమాచారం.కాగా, గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చిందని,. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగిందని అన్నారు.. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చిందన్న విషయాన్ని కెటిఆర్ గుర్తు చేశారు.. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయిందని, దీంతో మరుసటి ఏడాది రేస్ స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుందని వివరించారు.. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని పేర్కొన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుందని కెటిఆర్ నిలదీశారు.. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## భారత్‌లో హెచ్ఎంపీవీ వైరస్ కలకలం..

న్యూఢిల్లీ, చైనాలో హెచ్ఎంపీవీ కలకలం సృష్టిస్తోన్న వేళ.. భారత్‌లో ఆ వైరస్‌ను గుర్తించారు. కర్ణాటకలో రెండు, గుజరాత్‌లో ఒక కేసు వెలుగు చూసినట్లు ఐసీఎంఆర్ వెల్లడించింది. బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులు, అహ్మదాబాద్‌లో ఓ చిన్నారికి ఈ వైరస్ సోకినట్లు నిర్ధరించింది."దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధుల విషయంలో ఐసీఎంఆర్ సాధారణ పర్యవేక్షణలో భాగంగా ఈ రెండు కేసులు వెలుగు చూశాయి" అని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని, దానికి సంబంధించిన కేసులు నమోదయ్యాయని తెలిపింది. కాగా.. మూడు నెలల చిన్నారి వైరస్ నుంచి కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా.. మరో చిన్నారి చికిత్స పొందుతోంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో వైరస్ సోకిన రెండు నెలల చిన్నారి ప్రస్తుతం చికిత్స అందుతోంది. అయితే వైరస్ వెలుగు చూసిన దేశాల్లో వీరి కుటుంబాలు ఎలాంటి ప్రయాణాలు చేయలేదని తెలిపింది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారినపడే అవకాశాలు ఎక్కువ.చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న వార్తలతో భారత్ ఇప్పటికే అప్రమత్తమైంది. ఇటీవలే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పుల



కారణంగానే చైనాలో ఇన్‌ఫ్లూయెంజా, ఆర్ఎస్‌వీ, హెచ్ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జేఎంజీ తేల్చింది. భారత్‌లో అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ముందస్తుచర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధచోట్ల ఆర్ఎస్‌వి, హెచ్ఎంపీవీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఒకవేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

### అల్లు అర్జున్‌కు మరోసారి రాంగోపాల్‌పేట్ పోలీసుల నోటీసులు

హైదరాబాద్: సినీనటుడు అల్లు అర్జున్‌కు రాంగోపాల్‌పేట్ పోలీసులు మరోసారి నోటీసులు అందజేశారు. కిమ్స్ ఆసుపత్రికి ఎప్పుడు రావాలనుకున్నా తమకు సమాచారం ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఈమేరకు గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లి ఆయనకు నోటీసులు జారీ చేశారు.మరోవైపు ఆదివారం కూడా అల్లు అర్జున్‌కు రాంగోపాల్‌పేట్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు రావొద్దని అందులో పేర్కొన్నారు.

## సంపాదకీయం

మంగళవారం 07-01-2025

# విశ్వ మానవత!

విజ్ఞానం వికసించి కట్టుబాట్లను, అడ్డుగోడలను, కుల మతాల సంకెళ్లను బద్దలు కొట్టాల్సిన చోట, కులవివక్ష కాలకూట విషంలా, కరుడుకట్టిన ఉన్మాదంలా మరుగుతోంది. కుల వ్యవస్థ హిందూ సమాజంలో వేళ్లూనుకుని వున్న పెద్ద రుగ్మత. విజ్ఞానం పెరిగేకొద్దీ అజ్ఞానం, అసమానతలు, వివక్షతలు దూరం కావాలి. అనాగరిక భావజాలాన్ని దూరం చేయాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతతో పోటీ పడుతున్న కాలంలోనూ కుల వివక్ష వెంటాడుతోంది. ఇవి మనిషి శక్తియుక్తుల్ని, ఆత్మవిశ్వాసాన్ని నాశనంచేసే మారణాయుధాలు. అణగారిన కులాల ఉన్నతికి అతి పెద్ద అడ్డుగోడలు. 'నిమ్న జాతుల కన్నీటి నీరదములు/ పిడుగులై దేశమును కాల్చివేయును'అంటూ చాతుర్వర్ణ వ్యవస్థపై నిప్పులు చెరిగాడు జాషువా. దేశంలో కులగజ్జి నరనరానా జీర్ణించుకుపోయి వుంది. పేదరికం వెంటాడుతున్నా%ౌ% అరిసే ఆకల్ని, ఎగసే డొక్కల్ని తొక్కిపెట్టి, రేయింబవళ్లు కష్టపడి ఉన్నత విద్యా సంస్థల్లో సీటు సంపాదించే వరకూ ఎదిగినా.. పేరెన్నికగన్న ఉన్నత విశ్వవిద్యాలయాలు, ముంబాయి ఐఐటీ వంటి విద్యాసంస్థల్లోనూ కులం పేరుతో దూషణలు, అవమానాలు, వేధింపులు తప్పడంలేదు. చదువులో చూపే ఆత్మవిశ్వాసం, వివక్షను ఎదుర్కోవడంలో చూపలేక ఆత్మహత్యలకు పాల్పడే విషాద సంఘటనలు అనేకం. ఈ కులవివక్ష విద్యార్థులకే కాదు%ౌ%ప్రొఫెసర్ల స్థాయిలోనూ తప్పడంలేదు. 'సత్యాలను వాస్తవాల నుంచి గ్రహించాలి' అంటారు మావో సేటుంగ్. కులం కేన్సర్‌లా పట్టణాల్లోని విద్యాధికుల్లోకీ పాకింది. ఈ కులం కేన్సర్ భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు అడుగుపెట్టిన ప్రతిచోటా వ్యాపించింది. ఈ జాడ్యం కులాల పేరుతో హాస్టళ్ల నుంచి కులసంఘాలు, మ్యాట్రిమోనియల్స్ నిర్వహణ వరకూ వెళ్లింది. అభివృద్ధి చెందుతున్న ఆధునిక భారతదేశం ఎటువైపు పయనిస్తోంది? ఆముక్తమాల్యదలోని మాల దాసరి బతికిన మధ్యయుగాల్లోకా? శూద్ర శంభూకుని నరికివేసిన త్రేతాయుగం వైపా? ఏకలవ్యుని బొటన వేలును ఖండించుకునేలా చేసిన ద్వాపర యుగం వైపా? నిజాలు చెప్పిన లోకాయతుల గ్రంథాలను బూడిద కుప్పలుగా చేసిన రోజుల్లోకా? ఎటు పయనిస్తున్నాం? అన్నదే ప్రశ్న. మానవ వికాసం పరిఢవిల్లాల్సిన స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లోనూ కులాల కుంపటి నిత్య అగ్నిహోత్రంలా రాజుకుంటూనే వుంది. తాజాగా%ౌ% దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను అంతమొందించేందుకు తీసుకున్న చర్యల గురించి, దేశంలోని అన్ని యూనివర్సిటీల నుంచి సమాచారాన్ని సేకరించి సమర్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. కుల వివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో జైళ్లలో ఖైదీలకు పనులు కేటాయించడంలోనూ కులవివక్ష చూపడం సరికాదని, రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం స్పష్టం చేసింది. సాంఘిక సమానత అన్న భావం మత రాజకీయాలకు పూర్తి వ్యతిరేకం. సామాజిక అసమానతలు సహజమైనవని ప్రజలను నమ్మించేందుకు మతోన్మాదులు అనేక రూపాల్లో ప్రయత్నిస్తున్నారు. వివక్ష అనేది నయం చేయవలసిన వ్యాధి. విద్య, అవగాహన మాత్రమే దానికి విరుగుడు. పోగొట్టుకున్న హక్కులను పోరాడి నిలబెట్టుకోవాలి. కుల మత మూఢ విశ్వాసాలతో కరుడుగట్టిన మానవ మెదళ్లలో అభ్యుదయకర ఆలోచనల విత్తనాలు మొలిపించాలి. 'రక్తధారలే ఉదయతారలై/ వికసించలే ఆత్మగౌరవం' అంటారు ఓ దళిత కవి. కుల నిర్మూలన జరగనిదే, కులతత్వం నాశనం గాదు. కులతత్వం నాశనం గానిదే, భారతజాతిలో ఐకమత్యం రాదు. అంటరానితనం మంట గలవనిదే, ఒక జాతిగా మనలేము. 'అంధ కుల మత విశ్వాసాలకు సమాధి/ మానవ మేధ వికాసానికి పునాది' అంటాడో కవి. కుల మత ధర్మాల పేరిట సృష్టించిన బొమ్మజెముళ్లు, మనువాదులు కట్టిన మట్టి గోడల సరిహద్దులు విధ్వంసం కావాలి. ఆ శిథిలాల నుంచి సరికొత్త నాగరికత, మానవీయత, సమానత ఉద్భవించాలి. అప్పుడే విశ్వమానవ సమానత వర్ధిల్లుతుంది.

# ఎందుకీ మౌనం? ఏమిటి దీని భావం?

హైదరాబాద్,కెసిఆర్ ఆరోగ్యం బాగుపడింది. కవిత జైలు నుంచి వచ్చారు. అయినా ఆయన ఇంకా బయటికి రావడంలేదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలు ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా కవ్వించినా ఆయననుండి ఎటువంటి స్పందనా లేదు. 'కెసిఆర్ సభకు వస్తే ఏ విషయంమీదనైనా చర్చకు మేము సిద్ధం, ఎన్నిరోజులైనా శాసనసభ సమావేశాలు నిర్వహించడానికి వెనుకాడం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ చేశారు. అయినా కేసీఆర్ నుంచి ఎటువంటి స్పందనా లేదు.వయసులో తనకంటే చిన్నవాడు ముఖ్యమంత్రి అయ్యాడనో, తనకు గిట్టనివాడు ముఖ్యమంత్రి అయ్యాడనో శాసనసభ ముఖం చూడని నాయకులు చాలా తక్కువమంది ఉంటారు. చంద్రశేఖరరావు ఆ కారణం చేతనే శాసనసభకు రావడం లేదు అనుకోవాలా ? శాసనసభకు రాకపోతే పోయే, కనీసం ప్రజాక్షేత్రంలో కొచ్చి సమస్యల మీద పోరాటం చేయాలి కదా. అది కూడా తన తర్వాత శ్రేణి నాయకులకు అప్పగించి ఆయన ఎందుకు మౌనంగా కూర్చున్నట్టు?ఏప్రిల్ 27న వరంగల్లులో జరుగుతుందని చెప్తున్న పార్టీ ఆవిర్భావ సభలో కెసిఆర్ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించబోతున్నారనే విషయం మీద చర్చ జరుగుతున్నది. ఈ సంవత్సర కాలం ఆయన బయటకు రాకుండా ఫామ్ హౌస్‌లో 2023 ఎన్నికల ఓటమికి సంబంధించిన సమీక్షలు జరిపి దిద్దుబాటు చర్యలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి వాటిని ఏప్రిల్ నుంచి అమలు చేయడానికి బయటకు వస్తారా? భారత రాష్ట్ర సమితిలో నెలకొన్న ప్రస్తుత పరిణామాలు అలాంటి అభిప్రాయం అయితే కలిగించడం లేదు.కెసిఆర్ ఆరోగ్యం బాగుపడింది. కవిత జైలు నుంచి వచ్చారు. అయినా ఆయన ఇంకా బయటికి రావడంలేదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలు ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా కవ్వించినా ఆయననుండి ఎటువంటి స్పందనా లేదు. 'కెసిఆర్ సభకు వస్తే ఏ విషయంమీదనైనా చర్చకు మేము సిద్ధం, ఎన్నిరోజులైనా శాసనసభ సమావేశాలు నిర్వహించడానికి వెనుకాడం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ చేశారు. అయినా కెసిఆర్ నుంచి ఎటువంటి స్పందనా లేదు.తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జనంలోకి ఎప్పుడు వస్తారు? 2023వ సంవత్సరం నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోయిన తర్వాత నుంచి ఆయన తన గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సంవత్సరం గడిచిపోయినా ఇప్పటివరకు ఆయన శాసనసభలోకి అడుగుపెట్టలేదు. శాసనసభ్యుడిగా శాసనసభ స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. చిన్న ప్రమాదం కారణంగా కొద్ది మాసాలపాటు విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఆయన ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు చేస్తూ ఉన్నారు. కొద్ది రోజులు ఓటమి భారం, ఆ తర్వాత ప్రమాదంలో గాయపడి విశ్రాంతి, ఆ వెనువెంటనే కూతురు కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కొన్ని మాసాలపాటు జైలుకు వెళ్లడం.. వీటితోటే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకి సంవత్సర కాలం గడిచిపోయింది.ఆయన ఆరోగ్యం బాగుపడింది. కవిత జైలు నుంచి వచ్చారు. అయినా ఆయన ఇంకా బయటికి రావడంలేదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలు ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా కవ్వించినా ఆయననుండి ఎటువంటి స్పందనా లేదు. 'కెసిఆర్ సభకు వస్తే ఏ విషయం మీదనైనా చర్చకు మేము సిద్ధం, ఎన్నిరోజులైనా శాసనసభ సమావేశాలు నిర్వహించడానికి వెనుకాడం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ చేశారు. అయినా కెసిఆర్ నుంచి ఎటువంటి స్పందనా లేదు. నిన్ననే పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఒక మాట అన్నారు. శాసనసభకు రాని వ్యక్తికి ప్రతిపక్ష నాయకుడి హోదా ఎందుకు? అని. ఇంతకూ కెసిఆర్ ఎప్పుడు బయటికి వస్తారు? ఇప్పుడు దీనిమీదనే చర్చ జరుగుతోంది రాజకీయ వర్గాల్లో. ఆయన బయటికి రాకపోవడం గురించి భారత రాష్ట్ర సమితి కార్యాధ్యక్షుడు, మాజీ మంత్రి కెటి రామారావు పత్రికల వారితో మాట్లాడుతూ 'ఓడిపోతే రెస్ట్ తీసుకుంటానన్న కెసిఆర్ అదే పని చేస్తున్నారు ఇప్పుడు. సరైన సమయంలో ఆయన బయటకు వస్తార'ని చెప్పారు. ఆ సరైన సమయం ఎప్పుడు వస్తుందా అని భారత రాష్ట్ర సమితి రెండవ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, కెసిఆర్ అభిమానులకంటే ఎక్కువగా ప్రత్యర్థి రాజకీయ వర్గాలే ఎదురు చూస్తున్నట్లుగా ఉంది.ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగే పార్టీ సభల గురించి కెటి రామారావు ఇటీవల ప్రస్తావించారు. ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ సభను వరంగల్‌లో ఘనంగా నిర్వహించనున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో కెసిఆర్ పునరాగమనం గురించిన ఊహాగానాలు పెద్ద ఎత్తున చెలరేగుతున్నాయి. కెసిఆర్ బయటకు రావడమా, రాకపోవడమా, వస్తే ఎప్పుడు రావడం, ఏ విధంగా రావడం, ఆయన రాజకీయ వ్యూహాలు ఏమిటి అనేది పూర్తిగా ఆ పార్టీకి సంబంధించిన వ్యవహారమే అయినా దాని మీద చర్చ జరగడాన్ని ఎవరూ ఆపలేరు కదా. 1970లలో సిద్ధిపేటలో యువజన కాంగ్రెస్ నాయకుడిగా జీవితం ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోకి



దూకి 2014 లో రాష్ట్రాన్ని సాధించుకునే వరకు ఆయన రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహించడం కూడా కెసిఆర్ సంవత్సర కాలంగా రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉన్నారని చర్చించుకునేందుకు ఆ స్కారం కల్పించింది. ఇంతకూ కెసిఆర్ సంవత్సరకాలంగా బయటకు రాకపోవడానికి కారణం ఏమిటి? ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప శాసనసభకు వెళ్లరా? సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కెసిఆర్ ఇలా ఎలా ఆలోచిస్తారు?ఎన్నికల్లో గెలుపు ఓటములు సర్వసాధారణంగా జరిగేవి.ప్రజా తీర్పును మన్నించి ప్రతిపక్షంలోకి వచ్చినవాళు మళ్లీ ఐదు సంవత్సరాలు కష్టపడి ప్రజల మన్నన పొంది తిరిగి అధికారంలోకి రావడానికి పని చేస్తారు. ఇలా అధికారం కోల్పోయిన సీనియర్ రాజకీయ నాయకులు అనేక మంది ప్రతిపక్షంలో ఉండి పని చేయడం, నిర్మాణాత్మక సలహాలు ఇవ్వడం, ప్రభుత్వం సరిగ్గా నడుస్తున్నదీ లేనిదీ గమనించడం, తప్పులు జరిగితే నిలదీయడం, పోరాటాలు చెయ్య డం అనేది అనేక సందర్భాల్లో జరుగుతూ వచ్చేదే. వయసులో తనకంటే చిన్నవాడు ముఖ్యమంత్రి అయ్యారనో, తనకు గిట్టనివాడు ముఖ్యమంత్రి అయ్యారనో శాసనసభ ముఖం చూడని నాయకులు చాలా తక్కువ మంది ఉంటారు. చంద్రశేఖరరావు ఆ కారణం చేతనే రావడం లేదు అనుకోవాలా శాసనసభకు? శాసనసభకు రాకపోతే పోయే, కనీసం ప్రజాక్షేత్రంలోకొచ్చి సమస్యల మీద పోరాటం చేయాలి కదా. అది కూడా తన తర్వాత శ్రేణి నాయకులకు అప్పగించి ఆయన ఎందుకు మౌనంగా కూర్చున్నట్టు?ఇక్కడ ఒక ఉదంతం గుర్తొస్తోంది. 1980 ద శకంలో ఈశాన్య రాష్ట్రమైన అసోంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఆల్ అ స్సాం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు)కు నాయకత్వం వహించిన యువకుడు ప్రఫుల్ల కుమార్ మహంత ఆ వెంటనే జరిగిన ఎన్నికల్లో గెలిచి అస్సామ్ గణపరిషత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయినప్పుడు, అంతకుముం దు ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హితేశ్వర సైకియా ప్రతిపక్షంలో కూర్చున్నారు. తర్వాత మళ్ళీ ప్రఫుల్లని ఓడించి ఆయన ముఖ్యమంత్రి అయ్యారు మరోసారి. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యేనాటికి ప్రఫుల్ల కుమార్ మహంతకు రాజకీయాలతో అసలు సంబంధమే లేదు. విశ్వవిద్యాల యం నుంచి నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాడు. హితేశ్వర్ సైకియా కంటే వయసులో కూడా ప్రఫుల్ల చాలా చిన్నవాడు. మరి ఆనాడు హితేశ్వర్ సైకియా తనకంటే ఇంత చిన్నవాడు తనను ఓడించి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పి శాసనసభకు పోకుండా ఉన్నాడా? ఇలాంటి ఉదాహరణలు మనకు అనేకం కనిపిస్తాయి. ఇవేవీ చంద్రశేఖరరావు గారిని శాసనసభకు తీసుకువచ్చేందుకు ఉపయోగపడలేదు.ప్రస్తుత శాసనసభలో తన స్థాయి నాయకులెవరూ లేరు కాబట్టి రాకూడదు అనుకుంటున్నారేమో తెలియదు. ఆయన అలా అనుకుంటూ ఉంటే మాత్రం పొరపాటు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఇతర నాయకులు ఎంతమంది ఉన్నా ప్రత్యక్ష రాజకీయాల్లో ఆయన లేకుండా పోవడంవల్ల జరిగే నష్టాన్ని నివారించలేరు. భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తుందా రాదా అనే విషయం పక్కనపెడితే చంద్రశేఖరరావు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండటంవల్ల అసలుకే మోసం వస్తుందేమో!ఏప్రిల్ 27న వరంగల్‌లో జరుగుతుందని చెప్తున్న పార్టీ ఆవిర్భావ సభలో కెసిఆర్ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించబోతున్నారనే విషయం మీద చర్చ జరుగుతున్నది. ఈ సంవత్సర కాలం ఆయన బయటకు రాకుండా ఫామ్ హౌస్‌లో 2023 ఎన్నికల ఓటమికి సంబంధించిన సమీక్షలు జరిపి దిద్దుబాటు చర్యలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి వాటిని ఏప్రిల్ నుంచి అమలు చేయడానికి బయటకు వస్తారా? భారత రాష్ట్ర సమితిలో నెలకొన్న ప్రస్తుత పరిణామాలు అలాంటి అభిప్రాయం అయితే కలిగించడం లేదు.ఈ సంవత్సర కాలం పార్టీ కార్యాధ్యక్షుడిగా రాజకీయ వ్యవహారాలన్నీ చక్కబెడుతున్న కెటి రామారావు ఫార్ములా ఈ- కార్ రేసుల వ్యవహారంలో ఎసిబి, ఇడి విచారణని ఎదుర్కోబోతున్న సమయంలోనే ఆయన సోదరి కవిత బిపి కార్డు చేత పట్టుకుని బయటకు రావడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కొద్ది మాసాలపాటు జుడీషియల్ రిమాండులో తీహారు జైల్లో ఉండి వచ్చిన కవిత నిన్నమొన్నటిదాకా చాలా మౌనంగా ఉ

# రాజీనామాకు సిద్ధమైన కెనడా ప్రధాని ట్రూడో..



సెంట్రల్ డెస్క్: సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతోపాటు.. కెనడియన్ల నుంచి రోజురోజుకు మద్దతు తగ్గుతున్న వేళ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కీలక నిర్ణయం తీసుకున్నారట. రాబోయే 48గంటల్లో లిబరల్ పార్టీ నాయకుడిగా ఆయన రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. బుధవారం లిబరల్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో సొంత పార్టీ ఎంపీలు తనను లిబరల్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి పక్కకు తప్పించే అవకాశం ఉందని భావిస్తున్న ట్రూడో అంతకుముందే లిబరల్ పార్టీ నాయకుడిగా రాజీనామా చేయబోతున్నట్లు సమాచారం.లిబరల్ పార్టీ నాయకత్వ పదవికి మంగళవారం ట్రూడో రాజీనామాను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఆయన ప్రధాని పదవికి కూడా రాజీనామా చేస్తారా.. లేదా కొత్త నేత ఎన్నికయ్యే వరకు కొనసాగుతారా.. అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ విషయంపై ప్రధాని కార్యాలయం స్పందించేందుకు సుముఖత చూపలేదు. ట్రూడో 2013 నుంచి లిబరల్ పార్టీ నేతగా కొనసాగుతున్నారు. 2015 సంవత్సరంలో పార్టీ అధికారంలోకి రావడంతో ట్రూడో ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో లిబరల్ పార్టీని ట్రూడో ముందుండి నడిపించి విజయం సాధించారు.కెనడాలో ఈ ఏడాది అక్టోబర్ నెల చివరి నాటికి ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఓపినియన్ పోల్స్ ప్రకారం ట్రూడో తన ప్రధాన ప్రత్యర్థి కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు పియారీ పోయిలీవ్రే కంటే 20 పాయింట్లు వెనకబడి ఉన్నాడని తేలింది. దీంతో అతను ఇంకా పార్టీ నాయకుడిగా కొనసాగితే లిబరల్ పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడం కష్టమని ఆ పార్టీ ఎంపీలు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన్ను పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించేందుకు సిద్ధమయ్యారు. ఇదిలాఉంటే.. ట్రూడో రాజీనామా తరువాత ఆయన స్థానంలో ఆర్థిక మంత్రి డొమినిక్ లెబ్లాంక్ పార్టీ తాత్కాలిక నాయకుడిగా, ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రధాని హోదాలో ట్రూడో తీసుకుంటున్న నిర్ణయాల పట్ల కొంతకాలంగా సొంత పార్టీలోని ఎంపీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ముఖ్యంగా భారతదేశం పట్ల ట్రూడో వ్యవహరిస్తున్న తీరును సొంత పార్టీలోని పలువురు ఎంపీలు తప్పుబట్టారు. మరోవైపు ట్రూడో మంత్రివర్గంలో ఉప ప్రధాని, ఆర్థిక శాఖ మంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్ కీలక వ్యక్తి. ఆమె ఇటీవల తన పదవికి రాజీనామా చేసి కేబినెట్ నుంచి తప్పుకోవటం చర్చనీయాంశంగా మారింది. ఆమెతో పాటు మరొకరు కేబినెట్ నుంచి తప్పుకున్నారు. దీంతో ట్రూడోకు సొంత పార్టీ నుంచి ఎదురవుతున్న వ్యతిరేకత పెద్దతలనొప్పిగా మారింది.మరోవైపు ప్రజలుసైతం ట్రూడో పాలన పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో ట్రూడోను ప్రధాని పదవి నుంచి పక్కకు తప్పించేందుకు ప్రజలంతా ఎన్నికలకోసం వేచిచూస్తున్నారని తేలింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన్ను బలపరుస్తూ ఎన్నికలకు వెళ్తే తీవ్రంగా నష్టపోతామని లిబరల్ పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలోనే ట్రూడోపై పార్టీలో వ్యతిరేకత, ప్రజల్లో పెల్లుబికుతున్న ఆగ్రహం నేపథ్యంలో ఆయన్ను పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి పక్కకు తప్పించడమే మంచిదని ఆ పార్టీ నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అయితే, మరో పది నెలల్లో ఎన్నికలున్న సమయంలో కొత్తగా పార్టీ నాయకత్వ బాధ్యతలు చేపట్టబోయే వ్యక్తి ప్రజల్లో అసంతృప్తిని ఏమేరకు సర్దుమణిగించి రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవుతారనేది చర్చనీయాంశంగా మారింది.

# విమర్శలు చేస్తే తప్పుడు కేసులు

నెల్లూరు,టీడీపీ ఎమ్మెల్యేలను విమర్శించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వ తీరును, ముఖ్యంగా ఎమ్మెల్యేలను విమర్శించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ తీరును మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. అలాగే నెల్లూరు జిల్లా ఎస్.పి. తన విధులకు కాస్త దూరంగా ఉంటున్నాడని, వెంకటాచలం మాజీ జెడ్పిటిసి వెంకట శేషయ్య యాదవ్ పై శ్రావణి అనే మహిళ ఫిర్యాదు చేయించి తప్పుడు కేసు నమోదు చేయించారన్నారు. ఆ కేసులో శ్రావణి తన వద్ద ఖాళీ పత్రాలపై సంతకాలు చేయించుకున్నట్లు పేర్కొందని తెలిపారు. కానీ, మెటీరియల్ ఏవిడెన్స్ ఉందని చెబుతూ.. మళ్లీ ఆ రిమాండ్ రిపోర్ట్ ను మార్చి తీసుకెళ్లారని అన్నారు. కొవ్వూరులో స్టాంపు వెండర్ లోక్ నాథ్ సింగ్ నుంచి కొనుగోలు చేశారని ఆయన అన్నారు. ఆయన పాత తేదీని వేసి స్టాంప్స్ ను శ్రావణికి విక్రయించారని, తేదీలు మార్చినట్లు కోవూరు సబ్ రిజిస్ట్రార్ రాతపూర్వకంగా ఇచ్చిన వివరాలు ఉన్నాయని అన్నారు. న్యాయ వ్యవస్థను పోలీసులు తప్ప దోవ పట్టించారన్నారు. జిల్లా ఎస్.పి. విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఘటనా స్థలానికి రాకుండానే నివేదిక ఇచ్చారని అన్నారు. ఇలాంటి కేసులకు వైసీపీ నేతలు భయపడరని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత లెక్కలు సరిచేస్తామని అన్నారు. సోమిరెడ్డి చేసిన అవినీతిని వెంకట శేషయ్య ప్రశ్నించినందుకు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన అన్నారు. నాపై వేదయపాలెం స్టేషన్ లో ఒక కేసు పెట్టారని, ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడనన్నారు. 2029 వరకూ నన్ను అరెస్టు చేసి జైలులో పెట్టినా.. ఆక్కడ నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తా అని వ్యాఖ్యానించారు.

# రాజకీయాలకు దూరంగా ఉండండి

విజయవాడ,విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కెరీర్ లక్ష్యంగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఏపీలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కళాశాలలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, ఎంపీ శివనాథ్, బొండా ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో లోకేశ్ మాట్లాడారు. బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని.. మంచి ఉద్యోగం వస్తే మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. 'మంగళగిరిలో 2019లో నేను ఓడిపోయాను. కానీ పట్టుదలతో పరిశ్రమించి రికార్డుస్థాయి మెజారిటీతో గెలిచాను. జీవితంలో గెలుపు ఓటములు సహజం. పరీక్షలు తప్పినందుకే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. విద్యార్థులు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. అందుకే ప్రముఖుల పేర్లతో పథకాలు ప్రారంభించాం. సమానత్వం విద్యార్థి దశ నుంచే ప్రారంభం కావాలి. పుస్తకాల్లో ఆటలకు పురుషుల బొమ్మలు, ఇంటి పనులకు బాలికల బొమ్మలు ఉన్నాయి. పాఠ్య పుస్తకాల్లో ఈ అసమానతలను తొలగించాలని అదేశించాను' అని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుండగా గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడు జూనియర్ కళాశాలల్లోనూ అమలు చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇంటర్ కళాశాలల్లో నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని నిర్ణయించారు.

# ఉచిత బస్సు కావడంతో సరదాగా షికార్లు

నిజామాబాద్,అదృశ్యమైన నవీపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినుల ఆచూకీ ఎట్టకేలకు లభించింది. సెల్‌ఫోన్ ఆధారంగా వారిని గుర్తించారు. దీంతో తల్లిదండ్రుడు ఊపిరి పీల్చుకున్నారు. ఉచిత ప్రయాణం కావడంతో ఆర్టీసీ బస్సు ఎక్కిన బాలికలు నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో చక్కర్లు కొట్టారు. ఓ విద్యార్థిని వద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా వారిని ట్రాక్ చేసిన పోలీసులు ఎట్టకేలకు కేసును ఛేదించారు. వారిని సురక్షితంగా కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, ఒకేసారి బాలికలు తప్పిపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేసును సవాల్‌గా తీసుకున్న నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్ చాకచక్యంగా పరిష్కరించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థినిలు స్థానికంగా ఉన్న బాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. నూతన సంవత్సరం కావడంతో పలు ప్రాంతాలకు వెళ్లి చూసొద్దామని ఆ ముగ్గురు స్నేహితురాళ్లు ఎ÷-లాన్ చేశారు. అనుకున్నదే తడవుగా ఈనెల 2న(గురువారం) ఉదయం పాఠశాలకు వెళ్తున్నామని చెప్పి ఇంట్లో నుంచి వచ్చేశారు. ఆ తర్వాత పాఠశాలకు వెళ్లకుండా బోధన్ బస్సు ఎక్కి వెళ్లిపోయారు. అయితే స్కూల్‌కి రాకపోవడంతో పాఠశాల సిబ్బంది బాలికల తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. ఉదయాన్నే బయలుదేరి పాఠశాలకు వచ్చారని తల్లిదండ్రులు చెప్పగా.. ఇక్కడికి రాలేదంటూ వారు సమాధానం ఇచ్చారు. మేరకు బాలికల కోసం వారివారి తల్లిదండ్రులు తీవ్రంగా గాలించారు. గురువారం సాయంత్రం వరకూ వారి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు బాలికల కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు విద్యార్థులు పలు ప్రాంతాలను చుట్టేసేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడుకున్నారు. ముందుగా వారు నవీపేట నుంచి బోధన్ వెళ్లారు. అనంతరం బోధన్ నుంచి నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ ప్రాంతాలకు వెళ్లారు. అదే రోజు సాయంత్రం నవీపేటకు చేరుకున్నారు. అయితే మళ్లీ వాళ్లు ఆటోలో నిజామాబాద్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఓ బాలిక మాత్రం తాను రానని చెప్పి ఇంటికి వెళ్లిపోయింది. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆ విద్యార్థిని తన స్నేహితురాళ్లకు ఫోన్ చేసింది. తాము నిజామాబాద్‌లో ఉన్నట్లు చెప్పగా తిరిగి అక్కడికి వెళ్లిపోయింది.అయితే బాలిక అక్కడికి వెళ్లే సరికి మిగతా ఇద్దరూ అక్కడ లేరు. దీంతో విద్యార్థిని నిజామాబాద్ బస్టాండ్‌లోనే ఉండిపోయింది. అప్పటికే వీరి కోసం గాలిస్తున్న పోలీసులకు ఈ చిన్నారి కనిపించింది. వెంటనే ఆమెను రక్షించి అసలేం జరిగిందంటూ ఆరా తీశారు. దీంతో జరిగిన విషయం పోలీసులకు చెప్పింది. బాలిక ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా ఇద్దరి కోసం పోలీసులు గాలించారు. ఓ విద్యార్థిని వద్ద సెల్ ఫోన్ ఉన్నట్లు తెలుసుకుని దాన్ని ట్రాక్ చేశారు. దీంతో వారు కరీంనగర్ నుంచి నిజామాబాద్ వస్తున్నట్లు తెలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం వారు బస్టాండ్‌కు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అయితే తాము గురువారం రాత్రంతా కరీంనగర్ బస్టాండ్‌లో ఉన్నట్లు విద్యార్థినిలు చెప్పారు.

# ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ



న్యూఢిల్లీ,కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఏ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవతల కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఏ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు.. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారుద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

హైదరాబాద్,ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలో వంద అడుగుల రోడ్డును ఆనుకుని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధారించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగును కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

## ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం

హైదరాబాద్,కరోనా సమయంలో వ్యాక్సిన్ అందించగలిగే స్థాయికి మనం చేరుకున్నామని భారత్ బయోటెక్ కో-ఫౌండర్ సుచిత్ర ఎల్ల అన్నారు. వసుధైక కుటుంబంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అందుకే విజయాలు సాధించగలుగుతున్నామని పేర్కొన్నారు. విజయానికి షార్ట్ కట్స్ ఉండవని.. కష్టపడితేనే ఫలితాలు ఉంటాయని అన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సుచిత్ర ఎల్ల మాట్లాడారు. 'నిన్నటి మహాసభలో సీఎం చంద్రబాబు మా గురించి ప్రస్తావించారు. ఆయన పిలుపుతోనే 1997లో యూఎస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చాం. సాంకేతికత అప్పుడప్పుడే పరిచయం అవుతున్న కొత్తలో బయోటెక్ రంగంలోకి ప్రవేశించాం. భారత్‌లో 1990లో జనాభాకు తగ్గ వ్యాక్సిన్‌లు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో జీనోమ్ వ్యాలీలో వేసిన బీజంతో.. ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అందిస్తున్నాం. వ్యాక్సిన్ మనం దిగుమతి చేసుకునే అవసరం లేకుండా.. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. హైదరాబాద్ నుంచి ఎక్కువ శాతం వ్యాక్సిన్‌లు పంపుతున్నాం. అంతర్జాతీయ పేరెన్నికగల పరిశ్రమలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ప్రపంచానికి వ్యాక్సిన్ పంపే స్థాయిలో మనం ఉండాలని ప్రధాని మోదీ చెప్పారు. గత ఐదేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకున్నాం. కరోనా సమయంలో 90 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ ఇవ్వగలిగాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు రాణిస్తున్నారు. దేశంలో మిగిలిన రంగాలతో పాటు బయోటెక్నాలజీలోనూ అగ్రగామిగా ఉన్నాం. యువత, భవిష్యత్ తరాల వారు ఏఐను అందిపుచ్చుకోవాలి. తెలుగు మహాసభలు నిర్వహించడం, పాల్గొనడం పండగలానే అనిపిస్తోంది' అని సుచిత్ర ఎల్ల అన్నారు.

## కాంగ్రెస్ నేతల హవానే ఎక్కువ?

హైదరాబాద్,హస్తం పార్టీ పవర్‌లో ఉంది. నియోజకవర్గాల్లో ఆ పార్టీ ఇంచార్జ్‌ల హవా నడుస్తోంది. గెలిచిన ఎమ్మెల్యేల కంటే ఓడిన కాంగ్రెస్ నేతలే నియోజకవర్గాల్లో హల్‌చల్ చేస్తున్నారట. నియోజకవర్గ రాజకీయాలనే కాదు.. అధికార యంత్రాంగాన్ని కూడా తమ గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చేస్తున్నారట. అధికారులు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల కంటే..అధికార పార్టీ నేతలకే ప్రయారిటీ ఇస్తుండటంతో రచ్చ స్టార్ట్ అయింది. అధికారం చలాయిస్తున్న హస్తం నేతలెవరు? ఆ నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేల రియాక్షన్ ఏంటి?పార్టీ అధికారంలో లేకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి గమ్మత్తుగా మారింది. పేరుకే ఎమ్మెల్యే కానీ ప్రజలకు, కార్యకర్తలకు ఏ పని చేసి పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారట కారు పార్టీ ఎమ్మెల్యేలు. తమ నియోజకవర్గాల్లో..హస్తం పార్టీ నేతల హవా కొనసాగుతుండటాన్ని తట్టుకోలేకపోతున్నారట. అధికార యంత్రాంగం హస్తం పార్టీ నేతలకే ప్రయారిటీ ఇస్తుండటంపై కూడా మండిపడుతున్నారు.

హక్కుల కోసం ఎమ్మెల్యేల న్యాయపోరాటం..

కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అయితే తమ హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్, కోరుట్ల, కరీంనగర్, సిరిసిల్ల నియెజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయితే ఈ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల కంటే..ఓడిన కాంగ్రెస్ నేతల హవాను ఎక్కువ నడుస్తుందట.

సిరిసిల్లలో మారిపోయిన సీన్..!

అధికారం చేతులు మారితే ఎలా ఉంటుందనేది ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలే ఓ ఉదాహరణగా కనిపిస్తోంది. దశాబ్దకాలం పాటు అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కేటీఆర్ హవా కొనసాగింది. కానీ ఇప్పుడు సిరిసిల్లలో సీన్ మారిపోయిందట. కేటీఆర్ కనుసన్నల్లోనే నడిచిన సిరిసిల్ల రాజకీయాలను..కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట.కేటీఆర్‌కు ప్రాధాన్యత లేకుండా చేసేందుకు నేతన్నలతో పాటుగా..కేటీఆర్ ఫాలోవర్స్‌ను తమ వైపు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఇక కరీంనగర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేకుండానే రివ్యూలు జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ శ్రేణులు గరమ్ అవుతున్నాయి.ఇక హుజురాబాద్, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ కుమార్ మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. నియోజకవర్గంలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని తాపత్రయపడుతున్న ఈ ఇద్దరు శాసనసభ్యులకు..కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌లు బ్రేకులు వేస్తున్నారట.హుజురాబాద్ నియెజకవర్గంలో కౌశిక్ రెడ్డిపై పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు నియోజకవర్గ రాజకీయాలను తన గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట. అధికార యంత్రాంగం కూడా ప్రణవ్ బాబు చెప్పిన పనులను వెంటనే చేస్తూ..

# మన ఐటి రంగానికి పెను సవాళ్లు

హైదరాబాద్,భారతీయ ఐటి కంపెనీలు, ఉద్యోగులు ప్రస్తుతం పెనుసవాళ్లను ఎదుర్కొంటున్నారు. రోజుకొకటి చొప్పున పుట్టుకొస్తున్న సరికొత్త టెక్నాలజీలు ఒకవైపు, త్వరలో అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్న డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు మరోవైపు భారతీయ ఐటి రంగంపై పెనుప్రభావం చూపిస్తాయన్న ఊహాగానాలు కలవరం కలిగిస్తున్నాయి. గత మూడు దశాబ్దాలుగా ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ రంగంలో భారతీయ యువతకు ఎదురులేదంటే అతిశయోక్తి కాదు. 54 లక్షల మంది భారతీయ యువతకు ఈ రంగం ఉపాధి కల్పిస్తోంది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో భారతీయ ఐటి నిపుణులకు ఎంతో డిమాండ్ ఉంది.అయితే కొంతకాలంగా ఈ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులు, ప్రవేశిస్తున్న సరికొత్త టెక్నాలజీలు మన యువతకు సవాళ్లు విసురుతున్నాయి. గత మూడేళ్లుగా కృత్రిమ మేధ అనే పేరు విస్తృతంగా వ్యాప్తిలోకి వచ్చింది. దీని పుణ్యమాని, ఒకప్పుడు మనిషి నుంచి సంకేతాలు అందుకుని పనిచేసిన రోబోలు ఇప్పుడు స్వీయ నిర్ణయాలతో పనిచేసే స్థాయికి చేరాయి. ఇందుగలదందు లేదని సందేహము వలదు అన్నట్లు కృత్రిమ మేధ అన్ని రంగాల్లోకి శరవేగంగా విస్తరిస్తోంది. దీనివల్ల యువత భారీ స్థాయిలో ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఉందనడంలో ఆశ్చర్యం లేదు. కృత్రిమ మేధకు తోడు డేటా అనలిటిక్స్, డేటా సైన్స్ వంటి ప్రత్యేక తరహా నైపుణ్యాలు రాబోయే రోజుల్లో ఐటి రంగాన్ని ఏలబోతున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. ఇందుకు తగినట్లుగానే ఐటి కంపెనీలు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, మెషీన్ లెర్నింగ్, బ్లాక్ చైన్ వంటి సరికొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకున్న యువత కోసం అన్వేషిస్తున్నాయి. రాగల రోజుల్లో ఈ ప్రత్యేక రంగాల్లో కొన్ని లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఐటి రంగంలో నిలదొక్కుకున్నవారు, తాజాగా డిగ్రీ చేతబట్టుకుని యూనివర్సిటీ క్యాంపస్ దాటి బయటకొచ్చిన యువత సరికొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న యువతీయువకులు చాలినంతమంది లేకపోవడంతో ప్రస్తుతం ఐటి కంపెనీలు తమ వద్ద పనిచేస్తున్న ఉద్యోగులకే ఆయా రంగాల్లో శిక్షణనిచ్చి, ప్రోత్సహిస్తున్నాయి.ఐటి రంగంలో సరికొత్త మార్పుల కారణంగా భారతీయ ఐటి నిపుణులకు ఎదురవుతున్న సరికొత్త సవాళ్లకు తోడు అమెరికాలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు సైతం మన ఐటి రంగాన్ని దెబ్బతీసేలా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. గతంలో డొనాల్డ్ ట్రంప్ తాను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హెచ్1బి వీసాలపై అనేక ఆంక్షలు విధించారు. దీంతో ఐటి రంగం ఆటుపోట్లకు గురైంది. మరొకసారి ట్రంప్ అధికార పగ్గాలు




చేపట్టనున్న నేపథ్యంలో భారతీయ ఐటి కంపెనీలు సహజంగానే ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఈసారి ట్రంప్ హెచ్1బి వీసాలపై కాస్త మెత్తబడినట్లే కనిపిస్తోంది. అమెరికాకు ప్రతిభాపాటవాలు ఉన్న వ్యక్తులు కావాలని, హెచ్1బి వీసాలు వారికి ఆహ్వానం పలుకుతాయని ఆయన వ్యాఖ్యానించడం స్వాగతించదగినదే అయినా క్షణానికో విధంగా మారే ట్రంప్ మాటల తీరును సందేహించేవారే ఎక్కువ. పైపెచ్చు హెచ్1బి వీసాలపై రిపబ్లికన్ల వైఖరిని డెమోక్రాట్లు తీవ్రంగా తప్పుబడుతున్నారన్న సంగతి ఇక్కడ గమనార్హం. ఇదిలాఉంటే, ట్రంప్ మళ్లీ గెలవడంతో అగ్రరాజ్యంలో మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మగా) ఉద్యమం ఊపందుకుంటోంది. వలస విధానాల వల్లే అమెరికన్లకు ఉపాధి అవకాశాలు మృగ్యమవుతున్నాయంటూ విశ్వసించేవారి సంఖ్య అమెరికాలో రానురాను పెరుగుతోంది. ఇండియా, చైనా వంటి దేశాలనుంచి నిపుణులు అమెరికాకు వచ్చి ఉపాధి అవకాశాలను అందుకోవడంపై తీవ్రంగా వ్యతిరేకత ఎదురవుతోంది. ఇవన్నీ మన ఐటి రంగానికి, నిపుణులకు ప్రతికూలమైన పరిణామాలే. ఐటి రంగంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలకు తోడు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, ప్రభుత్వ ప్రోత్సాహకాలు మందగించడం, బ్యాంకులు వడ్డీరేట్లను పెంచడం వంటి కారణాల రీత్యా ఐటి రంగంలో ఉద్యోగ నియామకాలు తగ్గుముఖం పడుతున్నాయి. రెండేళ్ల క్రితంనాటి నియామకాలతో పోల్చి చూస్తే, 60 శాతం నియామకాలు తగ్గినట్లు ఒక అంచనా. ఈ నేపథ్యంలో యువత తమ నైపుణ్యాలకు పదును పెట్టుకుంటూ, తాజాగా వెలుగు చూస్తున్న సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగడం ఒక్కటే మార్గం. మార్పు ఒక్కటే సహజమైనది. మారుతున్న కాలంతోపాటు మారకపోతే వెనుకబడిపోవడం తథ్యమనే విషయాన్ని యువత గ్రహించాలి.

# అనారోగ్యంతో తల్లి మృతి..తట్టుకోలేక తనయుడి ఆత్మహత్య

హైదరాబాద్, హైదరాబాద్ లాలాగూడ పీస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. తల్లి మృతిని చూసి తట్టుకోలేక కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరోగ్యం బాగా లేక తల్లి లక్ష్మి మృతి చెందింది. తల్లి మృతిని చూసి తట్టుకోలేక కుమారుడు అభినయ్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ చావుకు ఎవరూ కారణం కాదంటూ సూసైడ్ లెటర్ రాశాడు. అయితే.. రెండు రోజులుగా తల్లి, కుమారుడి మృతదేహాలు గదిలోనే ఉన్నాయి. ఈ క్రమంలో.. దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తల్లి, కుమారుడు లాలాగూడలో 8 సంవత్సరాల నుండి అద్దెకు నివాసం ఉంటున్నారు. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.శనివారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. లాలాపేటలోని వినోభానగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మి(52) అభినయ్ (20) లు తల్లీకొడుకులు. వీరిద్దరు ఎనిమిది సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. తల్లి కేన్సర్ పేషెంట్ కావడంతో ఆమె కుమారుడు అభినయ్ డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. తల్లి ఆనారోగ్యానికి మందుల ఖర్చుకు, కాలేజీ ఫీజుకై చేతికి దొరికిన పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో ఇంటి యజమాని బ్రహ్మాజీ సదరు ఇంటి తలుపులు ఎంత కొట్టినా ఎవ్వరూ కూడా తెరవకపోవడంతో స్థానిక లాలాగూడ పోలీసులకు సమాచారం అందించాడు బ్రహ్మాజీ. యజమాని ఫిర్యాదుతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలుగొట్టి చూడగా.. అబినయ్ సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించాడు. లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూమ్ లో తల్లి కూడా మరణించి ఉన్నట్లు గమనించారు పోలీసులు. ఈ క్రమంలో పోలీసులు ఇంటిని పరిశీలించగా మృతురాలు లక్ష్మికి సంబంధించిన మెడికల్ రిపోర్ట్ తో పాటు అభినయ్ రాసిన ఒక సూసైడ్ నోట్ కనిపించినట్లు తెలిపారు. అందులో 'నాకు మా అమ్మకు ఆరోగ్య సమస్యలున్నాయి. నాకు తండ్రి కూడా లేడు... మా బంధువుల కోసం వెతక్కండి. ఐ యామ్ సారీ' అని ఇంగ్లీష్ రాసుందని తెలిపారు పోలీసులు. కాగా, తల్లి లక్ష్మి అనారోగ్యంతో చనిపోవడంతో అది తట్టుకోలేక అబినయ్ ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు బావిస్తున్నారు.

## ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

హైదరాబాద్,ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. ల్గ÷తు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## బీమాపై అవగాహన కల్పించాలి

న్యూఢిల్లీ,2026 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృధా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి. రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025-26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధానమంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్-ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారతదేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతియేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024లో 4 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడించారు. ఈ నిర్ణయం 2025-26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది. ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు.

## పావురాలతో బెట్టింగ్

వికారాబాద్, వికారాబాద్ జిల్లా పరిగిలో ఉదయం పావురాలను ఎగురవేస్తుండగా పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై పరిగి పోలీసులు కేసు నమోదు చేశారు. గేమింగ్ యాక్ట్ బర్డ్స్ క్రుయాల్టీ యాక్ట్ లా కింద కేసు నమోదు చేశారు. 100 కిలోమీటర్లు ప్రైజ్ మనీ.. తర్వాత 200 కిలోమీటర్ల ప్రైస్ మనీ.. తర్వాత 300 కిలోమీటర్ల ప్రైస్ మనీ ఇలా బెట్టింగులకు పాల్పడుతున్నారు. పరిగి నుంచి సత్యసాయి జిల్లా గోరంట్ల గ్రామానికి సరిగ్గా 300 కిలోమీటర్లు ఉండడంతో.. ఈ పందెంలో పరిగి పట్టణాన్ని ఎంచుకొని ఇక్కడి నుంచి 300 పావురాలను వదలాలని చెప్పడంతో ముందుగా రెండు బాక్సులలోని 30 పావురాలను ఇద్దరు వ్యక్తులు విచారణలో వదిలినట్లు పోలీసులు తెలిపారు. మిగతా 250 పావురాలు బాక్సులలో ఉన్నాయని పోలీసులు చెప్పారు. కాగా.. ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు.. పావురాలను వదిలే విషయం కోర్టు నిర్ణయిస్తుందని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 40 పావురాలను ఆకాశంలోకి వదిలి పందెం పెట్టుకున్న వ్యక్తులను స్థానికులు నిలదీయగా బండారం బయటపడింది. ముందు పావురాలకు ట్రైనింగ్ ఇస్తున్నామని బుకాయించగా.. పోలీసులకు సమాచారం ఇవ్వొద్దంటూ స్థానికులతో బేరసారాలు జరిపారు. అనుమానం వచ్చి స్థానికులు సమాచారం ఇచ్చారు. దీంతో రంగలోకి దిగిన పోలీసుల బెట్టింగ్ రాయుళ్లను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో పావురాల బెట్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పావురాల బాక్సులపై కోడ్ నంబర్లు.. పావురాల కాళ్లకు కోడ్ నెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# పుష్కలంగా భూగర్భ జలాలు..




హైదరాబాద్,రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో భూగర్భ జలమట్టం 4.19 మీటర్లు పెరిగింది. రాష్ట్రంలో డిసెంబర్‌లో 950.57 మిల్లీమీటర్లు వర్షం (సాధారణ వర్షపాతం కంటే 10.79 శాతం ఎక్కువ) కురిసింది. ఈ ఏడాదీ నైరుతి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సమృద్ధిగా వర్షాలు కురిశాయి. దాంతో భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం భూగర్భ జలమట్టం సగటున 7.6 మీటర్లకు చేరుకుంది.భూగర్భ జలమట్టం పెరిగిన జిల్లాల్లో శ్రీసత్యసాయి జిల్లా (12.69 మీటర్లు) మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో ప్రకాశం జిల్లా (8.52 మీటర్లు), మూడో స్థానంలో పల్నాడు జిల్లా (7.97 మీటర్లు) ఉన్నాయి. అంబేడ్కర్ కోనసీమ జిల్లా(1.16 మీటర్లు), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా (1.31 మీటర్లు), పార్వతీపురం మన్యం జిల్లా(1.52 మీటర్లు)లో అత్యల్పంగా పెరిగాయి.26 జిల్లాల్లో భూగర్భ జలాలు పుష్కలంగా పెరగడంతో బోరు బావుల కింద రబీలో పంట సాగుకు, వేసవిలో తాగు నీటికి ఇబ్బందులు ఉండవని అధికారవర్గాలు చెబుతున్నాయి.భూగర్భ జలాల లభ్యతలో బాపట్ల జిల్లా (2.63 మీటర్లతో) ప్రథమ స్థానంలో ఉంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా (2.64 మీటర్లు) రెండో స్థానంలో, గుంటూరు జిల్లా (3.39 మీటర్లు) మూడో స్థానంలో నిలిచాయి. భూగర్భ జలాల లభ్యత కనిష్టంగా ఉన్న జిల్లాల్లో తూర్పుగోదావరి జిల్లా (21.66 మీటర్లతో) ప్రథమ స్థానంలో నిలవగా.. ఏలూరు జిల్లా(17.59 మీటర్లు) రెండో స్థానంలో, అన్నమయ్య జిల్లా (13.67 మీటర్లు) మూడో స్థానంలో నిలిచింది.

# బీజేపీలో బండి వర్సెస్ ఈటల.. తగాదా తీర్చేదెలా..



హైదరాబాద్,తెలంగాణలో బీజేపీ పయనం బావిలో కప్ప మాదిరిగా తయారైంది. రాష్ట్రంలో ఆ పార్టీ ప్రస్థానం ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్నచందంగా సాగుతోంది. అధికారమే తరువాయి అన్నట్లుగా ఒక సమయంలో బలంగా కనిపించిన ఆ పార్టీ ఆ తరువాత బలహీనపడింది. దక్షిణాదిన బలోపేతం కావడానికి ఆశాదీపంగా తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ భావిస్తోంది. అందుకే ఏ మాత్రం అవకాశం ఉన్నా.. రాష్ట్రానికి ఆ పార్టీ అగ్రనాయకత్వం క్యూ కట్టి మరీ రాష్ట్రానికి వచ్చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ, ఆ తరువాత సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ కూడా ప్రధాని మోడీ సహా బీజేపీ అగ్రనాయకత్వం అంతా తెలంగాణలో పార్టీ కోసం గట్టిగా ప్రచారం చేశారు. అయితే ఆ పార్టీ ఆ రెండు ఎన్నికలలోనూ చెప్పుకోదగ్గ స్థానాలలో విజయం సాధించినా, రాష్ట్రంలో అధికారం అన్న కల మాత్రం నెరవేరలేదు. ఇప్పుడు బీజేపీ అగ్రనాయకత్వం వచ్చే అసెంబ్లీ ఎన్నికలలోనైనా అత్యధిక స్థానాలలో విజయం సాధించి రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టాలన్న వ్యూహంతో అడుగులు వేస్తున్నది. అయితే ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో పెచ్చరిల్లిన విభేదాల కారణంగా ఆ ఆశ నిరాశ కాకతప్పదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పార్టీలో అంతర్గత విబేధాలకు ప్రధాన కారణం.. అగ్రనాయకత్వం ముందు వెనుకలు ఆలోచించకుండా.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని వచ్చినట్లుగా చేర్చుకుని కీలక పదవులు అప్పగించడమే కారణమని అంటున్నారు. ఆ కారణంగానే పార్టీలో కొత్త, పాత నేతల మధ్య పూడ్చలేనంతగా అగాధం ఏర్పడింది. దీంతో కింకర్తవ్యం అని పార్టీ అధిష్ఠానం తలలు పట్టుకోవలసిన పరిస్థితి ఉంది. పార్టీ రాష్ట్ర శాఖకు కొత్త అధ్యక్షుడిని నియమించేందుకు కూడా ముందువెనుకలాడాల్సిన పరిస్థితి నెలకొంది. పాతవారిని సముదాయించలేక, కొత్త వారిని నియంత్రించలేక నానా ఇబ్బందులూ పడుతోంది. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా బిజీగా ఉంటూ, రాష్ట్ర వ్యవహారాలను మేనేజ్ చేయడం కష్టం అనీ, రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమిస్తామనీ బీజేపీ హైకమాండ్ ఎప్పుడో అంటే సార్వత్రిక ఎన్నికల ఫలితాల వెంటనే ప్రకటించింది. అయినా ఆ దిశగా ఒక్కటంటే ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయింది. అందుకు కారణంగా పార్టీలోని అంతర్గత విభేదాలే అనడానికి ఇసుమంతైనా సంకోచించాల్సిన అవసరం లేదు. గత రెండు నెలల కిందటి వరకూ పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవి రేసులో ముగ్గురు నుంచి నలుగురు ఉన్నప్పటికీ అనేక వడపోతల తరువాత రేసులో ప్రధానంగా ఈటల రాజేందర్ నిలిచారు. అయితే పార్టీలోనూ, పార్టీ క్యాడర్ లోనూ మంచి పట్టు ఉన్న కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడూ బండి సంజయ్ అడ్డుగా నిలుస్తున్నారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా ఈటల తప్ప మరెవరైనా అభ్యంతరం లేదని ఆయన పార్టీ హైకమాండ్ వద్ద గట్టిగా పట్టుబడుతున్నారు. పార్టీ రాష్ట్ర శాఖ పగ్గాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటనుంచి వచ్చి చేరిన వారికి అప్పగించడానికి తాము అంగీకరించబోమని పార్టీలోనిహిందూ హిందుత్వ వాదులతో పాటు ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, వీహెచ్ పీ వంటి సంస్థలూ పట్టుబడుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి వరకూ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ను అనూహ్యంగా బీజేపీ హైకమాండ్ మార్చేసింది. ఆయన స్థానంలో కిషన్ రెడ్డిని నియమించింది. ఆ మార్పు వెనుక ఉన్నది ఈటల రాజేందర్ అని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అప్పట్లో పార్టీ చేరికల కమిటీకి నేతృత్వం వహిస్తున్న ఈటల రాజేందర్ కు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా బండి సంజయ్ అడుగడుగునా అడ్డు పడ్డారనీ, ఆ కారణంగానే ఈటల పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలకు చేసిన ప్రయత్నాలు ముందుకు సాగలేదనీ ఈటల వర్గీయులు అప్పట్లో ఆరోపణలు గుప్పించారు. అప్పటి నుంచీ ఇరువురి మధ్యా ఉప్పూ నిప్పు అన్న చందంగానే సంబంధాలు ఉన్నాయి. ఆ కారణంగానే ఈటలకు పార్టీ అధ్యక్ష పగ్గాలు అప్పగించేందుకు బీజేపీ హైకమాండ్ ఇప్పుడు ముందువెనుకలాడుతోందని పార్టీ వర్గాలే అంటున్నాయి. అయితే రాష్ట్రంలో పార్టీ బలోపేతం కావాలంటే తెలంగాణ సమాజంలో గుడ్ విల్ ఉండటం, బీసీ నేత కావడంతో ఈటలకు పగ్గాలు అప్పగించడమే మేలని హైకమాండ్ భావిస్తోందనీ, అదే సమయంలో తొలి నుంచీ బీజేపీలో ఉన్న బండి సంజయ్ మాటను తోసి రాజనే ధైర్యం కూడా బీజేపీ హైకమాండ్ చేయడం లేదని అంటున్నారు. బండి సంజయ్, ఈటల మధ్య సయోధ్య కోసం పార్టీ పెద్ద తలకాయలు చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కిరావడం లేదనీ, అందుకే తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి నియామకం విషయంలో నెలల తరబడి జాప్యం జరుగుతోందనీ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈటలకు పదవి ఇస్తే బండి ఇన్ యాక్టివ్ అవుతారు. ఆయనతో పాటు ఆయన వర్గీయులూ కాడె వదిలేస్తారు. పోనీ ఈటలను పక్కన పెడదామంటే ఆయన పార్టీనే వదిలేస్తారు. ఈ రెండూ కూడా ఆయనతో పాటు కార్యకర్తలూ కాడె వదిలేస్తారు. ఈటలను పక్కన పెడతామంటే ఆయన బీజేపీనే వదిలేస్తారని పార్టీ హైకమాండ్ భయపడుతోంది.సామాజికంగా, ఆర్థికంగా బలమైన నేత అయిన ఈటలను వదులు కుంటే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని బీజేపీ హైకమాండ్ భయపడుతోంది. తెలంగాణలో అధికారం చేపట్టాలన్న ఆ పార్టీ ఆశ నీరుగారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగని ఈటలకు పెద్ద పీట వేస్తే తెలంగాణలో బీజేపీ కుదేలౌతుంది. ఆ పార్టీ సిద్ధాంతాలను నమ్మి పార్టీలో కొనసాగుతున్న బండి వంటి నేతలు పార్టీకి దూరమౌతారు. ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ఆ పార్టీ ఇటువంటి పరిస్థితి ఎదుర్కొంది. దీంతో ఎటూ తేల్చుకోలేక బీజేపీ హైకమాండ్ మల్లగుల్లాలు పడుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పును వాయిదాల మీద వాయిదాలు వేస్తోంది. ఈ సమస్యను రానున్న రోజులలో ఎలా అధిగమిస్తుందో చూడాల్సిందే.

# మా హయాంలో వచ్చినవే.. మంత్రి లోకేష్‌పై అమర్నాథ్ సెటైర్లు




అమరావతి, వైసీపీ తన ఉనికి చాటుకునే తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. రేపో మాపో విశాఖ పర్యటనకు ప్రధాని నరేంద్రమోదీ రానున్నారు. ఈ టూర్‌లో భాగంగా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అవన్నీ తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టేసింది ఫ్యాన్ పార్టీ. ఈ క్రమంలో మాజీ గుడివాడ అమర్నాథ్ నోరు విప్పారు.విశాఖలో సోమవారం ఉదయం మీడియాతో మాట్లాడారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను మంత్రి లోకేష్ పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి లోకేష్‌పై విరుచుకుపడ్డారు మాజీ మంత్రి. వైసీపీ హయాంలో వచ్చిన ప్రాజెక్టులపై కూటమి హడావుడి చేస్తోందన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ శంకు స్థాపన చేసే ప్రాజెక్టులన్ని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో వచ్చినవేనని అన్నారు అమర్నాథ్. జగన్ పాలనలో వచ్చిన ప్రాజెక్టులు తమ పాలనలో వచ్చినట్లు టీడీపీ నేతలు చెప్పుకుంటున్నా రని ఎద్దేవా చేశారు. ఈ విషయంలో జగన్ మీద మాట్లాడి మంత్రి లోకేష్ అభాసు పాలయ్యారు. ఆయనకు ఏ శాఖ మీద అవగాహన లేదని, చివరకు సకల శాఖల మంత్రిగా తయారయ్యారని ఎద్దేవా చేశారు. 15 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు, ఉత్తరాంధ్రకు ఏమి చేశారో చెబితే బాగుండేదన్నారు మాజీ మంత్రి. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. శ్రీకుకుళం జిల్లాలో కిడ్నీ రిసెర్చ్ సెంటర్, మూలపేట పోర్ట్ నిర్మాణం మీకు కనిపించలేదా? అంటూ ప్రశ్నలు సంధించారు. మెడికల్ కాలేజీలు, భోగాపురం ఎయిర్‌పోర్టు ఎవరి హయాంలో నిర్మాణ పనులు జరిగాయని అన్నారు.మా ప్రభుత్వం తెచ్చిన టీసీఎస్ మీరు తెచ్చినట్లుగా చెప్పుకుంటున్నారని, విశాఖలో ఐటి రావడానికి కారణం వైఎస్ కుటుంబం కాదా అంటూ ధ్వజమెత్తారు. రుషికొండపై అద్భుతమైన భవనం జగన్ కట్టారని, దాన్ని ప్రధాని, రాష్ట్రపతి అవసరాల కోసం వాడవచ్చని సలహా ఇచ్చేశారు. ఈ ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఏమి చేసిందని మండిపడ్డారు.వరదలు, విపత్తులు వచ్చినా అందుకు జగన్‌నే కారణం అంటున్నారని గుర్తు చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు తాను మంత్రిగా ఉన్నప్పుడు ఒప్పందం జరిగిందన్నారు. 1300 ఎకరాలను వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పకనే చెప్పారు. ప్రాజెక్టుకు అన్ని అనుమతులు ఇచ్చింది అప్పటి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 17 రాష్ట్రాలు పోటీ పడినా దక్షిణ భారత్‌కు బల్క్ డ్రగ్ పార్క్ సాధించామని వివరించారు. రైల్వే జోన్‌కు 52 ఎకరాల భూములు జనవరి నెలలో అప్పటి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. టీడీపీ హయాంలో బకాయిలు పెట్టిన రూ. 50 వేల కోట్లను జగన్ చెల్లించారని, మీరు అప్పు తెచ్చిన లక్షా 20 వేల కోట్లు ఏమి చేశారని ప్రశ్నించారు. గంజాయి రవాణా చేసే ఖైదీలు సెంటర్ జైల్లో ఆ మొక్కలు పెంచుతున్నారని మరొక ఆరోపణ చేశారు.

## సామాన్య భక్తులు లక్ష్యంగా వైకుంఠ దర్శనం

తిరుమల, తిరుమలలో వైకుంఠ ఏకాదశికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తితిదే ఈవోతో టోకెన్ల జారీ ఏర్పాట్లపై చర్చించినట్లు ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

# తెలంగాణ బీజేపీ కొత్త సారథి ఎవరు? రంగంలోకి సునీల్ బన్సల్..



హైదరాబాద్,తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారు? ఈ నియామకం ఎప్పుడు జరుగుతుంది? అనేది ఆశావహులతో పాటు బీజేపీ సీనియర్ నేతలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా మరోవైపు తెలంగాణ బీజేపీ స్టేట్ ఇంఛార్జ్ సునీల్ బన్సల్ స్వయంగా రంగంలోకి దిగడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంది.

**రంగంలోకి దిగిన సునీల్ బన్సల్.. ముఖ్య నేతలతో వరుస భేటీలు..**

ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సునీల్ బన్సల్ ఆ పార్టీ నేతలతో భేటీ కానున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు బీజేపీ నేతలతో సునీల్ బన్సల్ వరుసగా భేటీ కావడం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఆసక్తిని రేపుతోంది. తెలంగాణలో బీజేపీ గెలుపే లక్ష్యంగా జాతీయ నాయకత్వం ప్రణాళికలు రచిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని జాతీయ నాయకత్వం యోచిస్తోంది.

**తెలంగాణలో బీజేపీ బలోపేతంపై జాతీయ నాయకత్వం ఫోకస్..**

ఆదివారం ఉదయం నుండి కూడా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్.. వరుసగా తెలంగాణ బీజేపీ నేతలతో సమావేశం అవుతున్నారు. జాతీయ నాయకత్వం స్వయంగా తెలంగాణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. బూత్ కమిటీల నుండి రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక వరకు పూర్తిగా తమ కనుసన్నల్లోనే నియామకం జరిగే విధంగా ప్రణాళికలు రచించారు. ఇప్పటికే బూత్ కమిటీలు పూర్తవగా, మండల కమిటీలు దాదాపుగా అన్ని జిల్లాల్లో పూర్తి కావస్తోంది. జిల్లా కమిటీలు కూడా నియమించుకోనున్నారు.గత మూడు రోజులుగా జిల్లాలకు వెళ్లి రాష్ట్ర నాయకత్వం అక్కడ మండల కమిటీలను పూర్తి చేసింది. జిల్లా అధ్యక్షుల ఎంపికపైన కూడా కసరత్తు నడుస్తోంది. ఇదే అంశంపై సునీల్ బన్సల్ ఆయా జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం అవుతున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎవరైతే బాగుంటుంది అనే అంశంపై అభిప్రాయాలు సేకరణ చేస్తున్నారు. ప్రతి జిల్లా నుంచి మూడు పేర్లు తీసుకుని, జిల్లా అధ్యక్షుడిగా ఒకరిని ఫైనల్ చేయనున్నారు.

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపైనే ప్రధానంగా దృష్టి..**

వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ.. అందుకు అనుగుణంగా సంస్థాత నిర్మాణం మొదలు పెట్టింది. ముఖ్యంగా 2025లో తీసుకునే నిర్ణయాలు వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో.. కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు ప్రణాళికలు రచిస్తోంది బీజేపీ అగ్ర నాయకత్వం. చిన్న స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవులు భర్తీ చేయనుండగా.. వ్యక్తుల ఎంపికపై ప్రత్యేకంగా దృష్టి సారించారు సునీల్ బన్సల్. జిల్లా, మండల అధ్యక్షుల ఎంపికపైనా జాతీయ నాయకత్వం ఫోకస్ పెట్టిందంటే.. ఏ స్థాయిలో తెలంగాణ నాయకత్వంపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించిందో అర్థం చేసుకోవచ్చు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డ, సునీల్ బన్సల్, ఎన్నికల ఇంచార్జ్ అరవింద్ మీనన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీలు.. పార్టీ నేతలతో సమావేశం అవుతున్నారు. జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కాగానే, రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపైనా దృష్టి సారించనున్నారు. ఇప్పటికే దానిపై అభిప్రాయ సేకరణ మొదలైనట్లు తెలుస్తోంది. ఈటల రాజేందర్, బండి సంజయ్, అరవింద్, రఘునందన్ రావు, రామచందర్ రావు, మనోహర్ రెడ్డి పేర్లు బీజేపీ అధ్యక్షుడి రేసులో వినిపిస్తున్నాయి.

# 2029 ఏపీ అధికారంపై స్పష్టత!



అమరావతి,ఎల్లో మీడియాధిపతి వేమూరి రాధాకృష్ణకు మొదలుకుని, పారిశ్రామికవేత్తలందరికీ 2029 ఆంధ్రప్రదేశ్ అధికారం ఎవరిదో అర్థమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాజకీయంగా ఎప్పటికీ తమదే అధికారం అని చెప్పొచ్చు. వీళు అలాగే అంటారని జనానికి తెలుసు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనదే అధికారం, కష్టనష్టాలన్నీ తాత్కాలికం అని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఊరడించే మాటలు చెబుతుంటారు.అధికార, ప్రతిపక్ష నాయకుల తీరు ఎలా వుంటుందో అందరికంటే ప్రజలకు బాగా తెలుసు. కూటమి సర్కార్ ఏర్పడి ఏడు నెలలు కావస్తోంది. ఇంకా ఎన్నికలకు చాలా సమయం వుంది. అందులోనూ కూటమి ప్రభుత్వం అపరిమితమైన అధికారాన్ని దక్కించుకుంది. జగన్ కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితమైన నాయకుడు. భవిష్యత్‌లో కోలుకోలేరని ఓడిపోయిన తొలిరోజుల్లో అంతా అనుకున్న మాట నిజం.కానీ 2029లో ఏపీ అధికారం ఎవరిదో టీడీపీ అనుకూల మీడియాధిపతి ఆర్కేతో పాటు పారిశ్రామికవేత్తలు చెప్పడం విశేషం. జగన్‌ను రాజకీయంగా అష్టదిగ్బంధనం చేయకపోతే మళ్లీ అతనిదే అధికారం అని ఆర్కే హెచ్చరికలు ఒకవైపు, వైసీపీ అధినేత మళ్లీ సీఎం కాలేరని ఉత్తుత్తి మాటలు చెప్పడం కాదు, బాండ్ పేపర్‌పై సంతకం చేయాలని మంత్రి నారా లోకేశ్ స్వయంగా చెప్పడం గమనార్హం. దీన్నిబట్టి జగన్ మళ్లీ పుంజుకుంటున్నారని, అధికారానికి చేరువ అవుతున్నాడని కేవలం ఏడు నెలల్లోనే వీళ్లంతా గ్రహించారంటే, అప్రమత్తం కావాల్సింది ఎవరు? అసలేం జరుగుతున్నదో కూటమి ప్రభుత్వ పెద్దలకు కూడా దిక్కుతోస్తున్నట్టుగా లేదు. జగన్ ఓడిపోయినా, ఆయన నామస్మరణ తప్ప, మరో నాయకుడి ఊసే లేకపోవడం విశేషం. బాండ్ పేపర్‌పై సంతకం చేయించి ఇవ్వాలని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారంటే%ా% ప్రభుత్వానికి సిగ్గుచేటనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక ఎప్పటికీ జగన్ సీఎం కాలేరని బాబు ఇస్తున్న హామీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం లేదని తేలిపోయింది. బహుశా భవిష్యత్‌పై వైసీపీకి లేని నమ్మకం, కూటమిలో కనిపిస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కూటమిలో ఒక రకమైన భయాన్ని ఎల్లో మీడియాధిపతి రాతలు, అలాగే పారిశ్రామికవేత్తల డిమాండ్లు సృష్టిస్తున్నాయనే చర్చకు తెరలేచింది.

# ఎవరీ తురకా కిశోర్? అతడి అరెస్టు అంత సంచలనం ఎందుకు?



అమరావతి,ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా వైసీపీకి చెందిన తురకా కిశోర్ అరెస్టు అయ్యారు. అతడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్న వైనం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ మహానగరంలోని మల్కాజిగిరిలో జయపురి కాలనీలో ఉన్న అతడ్ని విజయపురి సౌత్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకొని ఏపీకి తరలించారు.. ఇంతకూ ఇతడెవరు? అతడి అరెస్టు ఎందుకంత హాట్ టాపిక్ అయ్యింది? అన్న వివరాల్లోకి వెళితే..మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తెలుసు కదా. అతగాడికి అత్యంత నమ్మకస్తుడు.. ప్రధాన అనుచరుడే ఈ తురకా కిశోర్. వైసీపీ హయాంలో మాచర్ల మున్సిపల్ మాజీ ఛైర్మన్ గా వ్యవహరించారు. సార్వత్రిక ఎన్నికల్లో పిన్నెల్లి అరాచకాల్లో కీ రోల్ ప్లే చేసిన వారిలో ఈ కిశోర్ ఒకరు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ లోకి దూసుకెళ్లి.. ఈవీఎం మిషన్లు ధ్వంసం చేయటం.. దాడికి పాల్పడిన ఉదంతానికి సంబంధించిన వీడియోలు బయటకు రావటం అప్పట్లో సంచలనంగా మారింది.దీనికి సంబందించిన కేసులతో మే 22న పిన్నెల్లి సోదరులు హైదరాబాద్ కు పారిపోయారు. అప్పటి నుంచి వారి అనుచరులు సైతం అండర్ గ్రౌండ్ లోకి వెళ్లిపోయారు. తర్వాత పిన్నెల్లి సోదరులు ముందస్తు బెయిల్ తీసుకొని బయటకు రావటం తెలిసిందే.ఇదిలా ఉంటే.. తురకా కిశోర్ విషయానికి వస్తే.. గడిచిన ఆర్నెల్లుగా బెంగళూరులో ఐటీ ఉద్యోగం చేసే శ్రీకాంత్ అనే వ్యక్తి (సోదరుడిగా చెబుతున్నారు) వద్ద ఉన్నట్లుగా చెబుతున్నారు. హైదరాబాద్ లో పిన్నెల్లిని కలిసేందుకు కిశోర్ వస్తున్నట్లుగా సమాచారం అందుకున్న విజయపురి సౌత్ పోలీసుల టీం రెండురోజుల క్రితం హైదరాబాద్ కు చేరుకుంది.ఆదివారం తురకా కిశోర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు వెంటనే మాచర్లకు తీసుకొచ్చి.. ఒక రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు (సోమవారం) కోర్టులో హాజరుపరుస్తారనిచెబుతున్నారు. కిశోర్ మీద మూడు హత్యాయత్నాలతో పాటు.. మరో ఏడు కేసులు ఉన్నట్లుగా పోలీసులు చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నిలక వేళలో మాచర్ల నియోజకవర్గం పరిధిలో టీడీపీ.. జనసేన తరఫున నామినేషన్లు వేయకుండా అడ్డుకోవటంతో పాటు తీవ్ర స్థాయిలో బెదిరింపులకు దిగేవాడన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారంపై పార్టీ పరిశీలకులుగా వచ్చిన టీడీపీ నేతలు బొండా ఉమ.. బుద్ధా వెంకన్నల కారు మీద దాడికి పాల్పడిన ఉదంతంలో తురకా కిశోర్ కీలకపాత్ర పోషించినట్లుగా చెబుతారు. కారు అద్దాల్లో నుంచి పెద్ద కర్రలతో కిశోర్ దాడి చేయటంతోపాటు.. వారిద్దరూ తీవ్రంగా గాయపడటంలో కిశోర్ ప్రధాన పాత్రగా చెబుతున్నరు. అంతేకాదు.. 2022లో డిసెంబరు పదహారును టీడీపీ కార్యాలయాన్ని దహనం చేశారు. ఈ ఘటనలోనూ కిశోర్ కీలక నిందితుడిగా ఉన్నారు. టీడీపీనేతలు.. కార్యకర్తల ఇళ్లల్లోకి చొరబడి బంగారం.. డబ్బు దోచుకెళ్లిన ఉదంతంలోనూ కిశోర్ పాత్ర ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు.. తరచూ అతడి నోటి నుంచి.. తెలుగుదేశం పార్టీ నేతల్లో ఎవడో ఒకడిని చంపితే కానీ అందరికీ భయం ఉండదన్న మాటలు వచ్చేవని చెబుతారు. మరి.. పోలీసుల విచారణలో ఆయనేం చెబుతారు? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ముంబైలో దారుణ అత్యాచార ఘటన

ముంబై, ముంబైలో దారుణం జరిగింది. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాల్సిన గురువులే అకృత్యాలకు తెగబడుతున్నారు. స్కూల్‌లో ఒంటరిగా ఉన్న 12 ఏళ్ల బాలికపై పీటీ టీచర్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. డిసెంబర్ 27న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికను బెదిరించడంతో ఇన్ని రోజులకు బయటపడింది. ముంబైలోని దాదర్ పాఠశాల గదిలో బాలిక ఒంటరిగా ఉంది. దీన్ని గమనించిన పీటీ టీచర్(38).. గది తలుపువేసి కౌగిలించకున్నాడు. అనంతరం ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించాడు. అయితే బాలిక భయంతో ఎవరికీ చెప్పలేదు. అయితే స్నేహితురాలికి తెలియజేయగా.. ఆమె క్లాస్ టీచర్‌కు సమాచారం ఇచ్చింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో కలిసి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి శుక్రవారం నిందితుడైన ఉపాధ్యాయుడిని అరెస్ట్ చేశారు. అమ్మాయి తరగతి గదిలో ఒంటరిగా ఉన్నప్పుడు చూసి.. పీటీ టీచర్ అత్యాచారం చేసినట్లుగా సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఇదిలా ఉంటే పీటీ టీచర్ ఏడేళు గా స్కూల్‌లో పని చేస్తున్నాడు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com